క్లుప్తంగా

వైభవోపేతంగా ఉత్సవాలు



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: హన్మంతరావుపేట్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామికి సర్పంచ్ దత్తు, గ్రామ పెద్దలతో కలిసి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, దేవాలయకమిటీ చైర్మన్ అనంతయ్య, మాజీ సర్పంచ్ సిద్ధు, మాజీ చైర్మన్ మల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపు పేరిట ప్లే స్కూల్



సమ్మర్‌క్యాంపునకు ఏర్పాటు చేసిన ప్లే స్కూల్

జిన్నారం(పటాన్‌చెరు): సమ్మర్ క్యాంపు పేరిట ఓ ప్లేస్కూల్‌ను నడిపేలా కొంతమంది నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేసీఆర్ కాలనీలో ఓ ప్లేస్కూల్ వెలుగులోకి వచ్చింది. విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు, అనుమతులు లేకుండా ప్లేస్కూల్‌ను ఏర్పాటు చేశారు. అనుమతుల విషయాన్ని ప్రశ్నిస్తే ఇది సమ్మర్ క్యాంపు మాత్రమేనని, స్కూల్ కాదని నిర్వాహకులు చెబుతున్నారు. స్థానికంగా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారుల అనుమతులు తీసుకున్నామని నిర్వాహకులు చెప్పటం గమనార్హం. ఈ విషయమై మండల ఇన్‌చార్జి, విద్యాధికారి విజయను వివరణ కోరగా తగిన అనుమతులు లేకుండా సమ్మర్ క్యాంపు గానీ, ప్లే స్కూల్ గానీ నడపటం సరైంది కాదన్నారు.

కల్యాణానికి విరాళం



ఆలయ నిర్వాహకులకు నగదు అందజేస్తున్న ఎన్ఆర్‌కే యువసేన సభ్యులు

పటాన్‌చెరు టౌన్: లక్డారంలో 25నుంచి ఏప్రిల్ 1వరకు నిర్వహించనున్న శ్రీ బీరప్ప స్వామి కామరతి దేవి కల్యాణానికి ఎన్ఆర్‌కే యువసేన విరాళం అందజేశారు. కల్యాణ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఎన్ఆర్‌కే యువసేన సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ సూచనల మేర రూ.48వేల విరాళంగా అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టారెడ్డి, మధుకర్ రెడ్డి, పటేల్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆహ్వానపత్రిక అందజేత



జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీని సన్మానిస్తున్న రథోత్సవ కమిటీ సభ్యులు

జోగిపేట(అందోల్): జోగిపేటలో 26నుంచి నిర్వహిస్తున్న జోగినాథ రథోత్సవానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డికి ఉత్సవ కమిటీ ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జోగినాథ స్వామి రథోత్సవ కమిటీ అధ్యక్షుడు డి.శివశంకర్, సురేందర్ గౌడ్, పట్లూరి శశిశేఖర్, రంగ సురేశ్, డిబి నాగభూషణం, చాపల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ తాగుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్

నారాయణఖేడ్: ఖేడ్‌మున్సిపాలిటీ పరిధిలోని 2, 3వ వార్డుల సంబంధించి మంగల్‌పేటలో దుర్గాభవాని, మత్తడిపోచమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు 2వ వార్డు కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షెట్కార్ గురువారం మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ సందర్శించారు. మజ్జిగను తాగి కౌన్సిలర్ సేవాభావాన్ని అభినందించారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి

సంగారెడ్డి మున్సిపాలిటీ: భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి గారి సాయినాథ్ రెడ్డి అన్నారు. జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్, ఆనంద్ గౌడ్, అహ్మద్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షుడు రాహుల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల్, వృత్విక్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఖేడ్ మండలం జూకల్ శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. నగర సంయుక్త కార్యదర్శి రాజు, అనిల్, శివ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్ అన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీశ్, మనోజ్ కుమార్, శీను, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: భారత విప్లవ వీరులైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి పురస్కరించుకొని పీడీఎస్‌యూ నాయకులు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రకాంత్, రాహుల్, రఘుపతి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి మున్సిపాలిటీ: నివాళులర్పిస్తున్న నాయకులు



సంగారెడ్డి టౌన్: నివాళులు అర్పిస్తున్న దృశ్యం



నారాయణఖేడ్: నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు



జోగిపేట(అందోల్): ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జన చైతన్య యాత్ర కరపత్రం విడుదల



జహీరాబాద్ టౌన్: పోస్టర్ విడుదల చేస్తున్న రాంచందర్ తదితరులు



కరపత్రం విడుదల చేసిన సీపీఎం నాయకులు

పటాన్‌చెరు టౌన్: పాశమైలారం పారిశ్రామిక వాడలోని కిర్బీ పరిశ్రమలో సీపీఎం జన చైతన్య యాత్ర కరపత్రాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. ప్రజా సమస్యల మీద చర్చ కాకుండా సెంటిమెంట్ అంశాలను రెచ్చగొట్టి లబ్ధి పొందే పార్టీ బీజేపీని ఆయన పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. లేబర్ కోడ్‌ను తెచ్చి కార్మికుల హక్కులు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 25న హత్నూర మండలం, దౌల్తాబాద్‌కు జన చైతన్య యాత్ర వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఏడుకొండలు, నాగప్రసాద్, లక్ష్మణ్, శంకర్, సుధాకర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు జన చైతన్య యాత్ర చేపట్టామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, జె.సాయిలు అన్నారు. గురువారం హత్నూర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24న నిజామాబాద్‌లో యాత్ర ప్రారంభానికి పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ విజయ రాఘవన్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఎంపీటీసీ కిషన్ రావు, సర్పంచ్ ఎల్లయ్య, మైపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: జన చైతన్య యాత్ర పోస్టర్‌ను గురువారం పట్టణంలో విడుదల చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రాంచందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యన్న, తుల్జారాం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈదులనాగులపల్లి జిల్లాపరిషత్ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి తెలిపారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లాపరిషత్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషకపక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎదిగే పిల్లలు పోషక పదార్థాలను సమపాళ్లలో తీసుకోవాలన్నారు. పోషకాహారం తీసుకోకపోతే ఎదుగుదల ఉండదని ఆమె వివరించారు. ప్రధానంగా వండిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పప్పు దినుసులతో కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాథోడ్, అనిత రెడ్డి, శైలి, నాయక్, లక్ష్మి, జ్యోతి, సాయిలీల, ప్రకాష్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శామదేవి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త వార్తలు

◆ చిరు ధాన్యాలపై అవగాహన

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు, వాటి ఉపయోగాలపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో చిరు ధాన్యాలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌కుమార్, వార్డు సభ్యురాలు లలిత, సీడీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ విద్యుత్ స్తంభాల ఏర్పాటు

నారాయణఖేడ్: వర్షం కారణంగా ఖేడ్ మండలం పలుగు తండాలో పలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నేలకొరిగిన స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశారు. ఆయా పనులను జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్ పర్యవేక్షించారు.

◆ గ్రామాల అభివృద్ధికి చర్యలు

మునిపల్లి(అందోల్): గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ తెలిపారు. గురువారం పోల్కంపల్లి, తక్కడపల్లిల్లో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న సీసీ రోడ్లు, మురికి కాలువల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, పోల్కంపల్లి సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ మందరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రారంభమైన శీతాకాల సమావేశాలు

కొండాపూర్(సంగారెడ్డి): తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, 3ల ఆధ్వర్యంలో అంగడిపేట్, కలబ్‌గూర గ్రామాలలో శీతాకాల సమావేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్ తెలిపారు. శీతాకాల సమావేశాలు 23నుంచి 29వరకూ జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వివిధ రంగాల్లో నిపుణులైన వారితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, ఎన్ఎస్ఎస్ అధికారులు డా జగదీశ్వర్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

◆ పంచాంగం పుస్తకాల పంపిణీ

జహీరాబాద్: బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర పంచాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాంగాన్ని ఎవరికి వారు చదువుకునేందుకు వీలుగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షుడు రాజకుమార్ దేశ్‌పాండే, సభ్యులు శ్రీనివాస్‌శాస్త్రి, బాలచందర్ జోషి, పరమేశ్వర అయ్యర్, మురళి అయ్యర్, శ్రీకాంత్ జోషి, రాఘవేంద్ర కులకర్ణి పాల్గొన్నారు.

◆ పరీక్ష ప్యాడ్ల పంపిణీ

జహీరాబాద్ టౌన్: తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం(టీబీఈఎస్) నాయకులు గురువారం ఎస్టీ వసతి గృహం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. మొగుడంపల్లి, జహీరాబాద్, మల్‌చెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష కిట్స్‌ను అందజేశారు. టీబీఈఎస్ రాష్ట్ర కార్యదర్శి తులసీరాం రాథోడ్ మాట్లాడుతూ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం గిరిజనులను చైతన్య పరచడమే కాకుండా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవాన్, డివిజన్ అధ్యక్షుడు తుకారాం చవాన్, పాల్గొన్నారు.

◆ అలరించిన కవి సమ్మేళనం

జహీరాబాద్: వికాస తరంగిణి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం సాహితీ ప్రియులను ఆకట్టుకుంది. బుధవారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో కవిసమ్మేళనం నిర్వహించారు. సంగారెడ్డి, వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శతావధాని మలుగు అంజనేయులు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రామోహనరెడ్డి, వీరేశంగుప్తా పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



గుడ్లను తూకం వేయిస్తున్న సీడీపీఓ సుజాత

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణంలోని దత్తగిరి కాలనీ, మంగల్‌పేట్–3 అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సుజాత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణపక్షం నిర్వహించారు. పౌష్టికాహార ఆవశ్యకతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు స్వరూపారాణి, కస్తూరిరూపలకు మెరుగైన సేవల నిర్వహణకు సీడీపీఓ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



మిషన్ భగీరథ పైపులను పరిశీలిస్తున్న అధికారులు

ఝరాసంగం(జహీరాబాద్): తాగునీటి సమస్య పరిష్కరిస్తామని మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర రెడ్డి పేర్కొన్నారు. గురువారం పొట్పల్లి గ్రామంలో పర్యటించి మిషన్ భగీరథ పైపులను పరిశీలించారు. గ్రామంలో కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీరు రావడంలేదని మిషన్ భగీరథ అధికారులతో పాటు మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ సంజీవమ్మ తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రస్తావించారు. ఈ సందర్భంగా వారు ఈ గ్రామంలో పర్యటించారు. మూడు రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఎస్ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ సాబేర్ హుస్సేన్, ఏఈ సృజన్, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభ నిరూపణకే టోర్నీలు



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సీఐ వెంకటేశ్

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రతిభ నిరూపించుకునేందుకే టోర్నీలు దోహద పడుతాయని జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశ్ అన్నారు. న్యాల్‌కల్ మండల పరిధిలోని హుస్సెల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. గెలుపొందిన జట్లకు గురువారం ఆయన ట్రోఫీని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్షల్లో సత్తా చాటాలి

కల్హేర్(నారాయణఖేడ్): ఎస్ఎస్‌సీ పరీక్షల్లో సత్తా చాటాలని కల్హేర్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు విద్యార్థులకు సూచించారు. గురువారం బాచేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఆయన విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. క్రమశిక్షణ చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, హెచ్ఎం రాజు, టీచర్లు పాల్గొన్నారు.

గ్రామాల రూపురేఖలు మార్చే లక్ష్యం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



జిన్నారం(పటాన్‌చెరు): శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల సహకారంతో రూ.80లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి, రూ.40లక్షలతో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.21లక్షలతో గ్రామ అవసరాలకు ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు పరిశ్రమల నిర్వాహకులు సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యురాలు జనాబాయి, రాజేశ్, వెంకటేశంగౌడ్, వీరేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ బీఆర్ఎస్‌కి కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం అమీన్‌పూర్‌లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్‌దే నన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఏప్రిల్‌9న అమీన్‌పూర్ మున్సిపల్ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

చిట్కుల్ సర్పంచ్ నీలం మధు



జిన్నారం(పటాన్‌చెరు): గ్రామస్తులతో మాట్లాడుతున్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు తెలిపారు. కాజిపల్లి గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. అనంతరం బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకోవటం తన బాధ్యత అని చెప్పారు. బీరప్ప దేవాలయంలో టైల్స్ వేయడానికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, బీరప్ప, వెంకటయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల విరాళం

మంగంపేట రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ.2లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ గణేశ్, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు.

సీఐ దాతృత్వం



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లితో రాంబాబు (ఇన్ సెట్‌లో) పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి

పటాన్‌చెరుటౌన్: నల్గొండ జిల్లా...నిడమనూరు మండలం ముకుందాపురానికి చెందిన రాంబాబు కూలీ పనులు చేసుకుంటూ తల్లి వెంకటమ్మ, చెల్లిని పోషించుకునేవాడు. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో బంగారు కుదువపెట్టాడు. వివరాలు చేసేదేమీ లేక చెల్లి పెళ్లికోసం తెచ్చిన బంగారం అమ్మి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో తల్లి వెంకటమ్మను చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లాడు. మరునాడే మళ్లీ అనారోగ్యం తిరగబడింది. దీంతో చేతిలో చిల్లిగవ్వలేక ఈఎస్ఐ ఆస్పత్రిలో చేర్పించాడు. అక్కడ వైద్యులు(ఎండోస్కోప్, ఆర్సీసీ స్కాన్) వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. దీనికి దాదాపు రూ. లక్ష పైగా ఖర్చవుతుందని తెలుసుకుని కుదేలైపోయాడు, గుండెలు బాదుకొని రోదించాడు. వేరేది లేక దగ్గరలో ఉన్న సమాచారం తెలుసుకుని స్వగ్రామానికి చెందిన సీఐ వేణుగోపాల్‌రెడ్డి పటాన్‌చెరులో పనిచేస్తున్నాడని తెలుసుకున్నాడు. వెంటనే ఆయనకు ఫోన్‌చేసి కన్నీరు మున్నీరుగా రాంబాబు విలపించాడు. తల్లికోసం అతను పడుతున్న ఆవేదనను చూడలేక వెంటనే అతనికి లక్షకు పైగా ఆర్థిక సాయం చేశారు. ఈ విషయంలో రాంబాబు సీఐ చేసిన సాయానికి జీవితంలో మర్చిపోలేనన్నారు. యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తల్లికి చికిత్స నిమిత్తం సీఐ చేస్తున్న సాయంను ఆదుకున్నారని ఆయన చేసిన సహాయాన్ని వాట్సాప్ గ్రూప్‌లో పెట్టడంతో సోషల్ మీడియాలో ఆదితరా వర్ధిల్లు కొడుతుంది.

కార్మికుల సంక్షేమానికి యూనియన్ కృషి

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): 'తెలంగాణ కార్మిక రక్షణ సమితి' కార్మికుల సంక్షేమానికి కృషి చేసే యూనియన్ అని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మద్దికుంట శివారులో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో భాగంగా గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ కార్మిక రక్షణ సమితి కార్మికుల సంక్షేమానికి పనిచేస్తుందన్నారు. యూనియన్ బలపర్చిన అభ్యర్థి హాస్మిత్ రామలుస్వామ్‌కు కార్మికులు మద్దతుగా నిలిచి బస్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక రక్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, పరిశ్రమ మాజీ అధ్యక్షుడు ఖలీద్ హైమద్, ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ కిష్టయ్య, యూనియన్ నాయకులు హాజీ, శ్రీశైలం, ప్రకాష్, వసంత్ రావు, శ్రీకాంత్, ఎర్గొళ్ల అంజన్న, శివకుమార్ రెడ్డి, లక్ష్మణ్ బాబు, యదుల్లా, టైగర్ అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

న్యాల్‌కల్(జహీరాబాద్): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం హుస్సెల్లి నగర్ గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధానంగా అంతర్గత రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



అదుపులోకి కాంగ్రెస్ నేతలు



జహీరాబాద్: అదుపులోకి నేతలు

జిన్నారం(పటాన్‌చెరు): టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునివ్వడంతో గురువారం మండల అధ్యక్షుడు వెన్నెకృష్ణ, సైస ఎంపీపీ గంగు రమేశ్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, మద్ది వీరారెడ్డి, నాగేందర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, తదితరులు అరెస్టయ్యారు.

హత్నూర(సంగారెడ్డి): అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి హాకీం అన్నారు. ఆయన వెంట మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు అల్తాఫ్, దౌల్తాబాద్ మాజీ వార్డు మెంబర్ బి. ప్రసాద్, సీనియర్ నాయకులు పెంటయ్య, బాలకృష్ణ, పాల్గొన్నారు.

జహీరాబాద్: టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ తరలివెళ్తున్న నేతలను అదుపులోకి తీసుకుని ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. పి.నర్సింహారెడ్డి,కండెంనర్సింహులు,నజ్రుల్లాఖాన్, రాజు నాయక్, నిజాముద్దీన్‌లు అరెస్టయ్యారు.